రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక



క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 152 | బుధవారం | 25-02-2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 152 | Wednesday | 25-02-2026 | Price: ₹3/- | Pages: 8 |


# అజ్ఞాతం వీడిన ఆ నలుగురు

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు



**దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న లొంగుబాటు**

**40 ఏళ్ల అజ్ఞాత పోరాటానికి వీడ్కోలు పలికిన మావోలు**

**వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డీజీపీ**

**కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి**

హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):
తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ

మిగతా 2లో

### ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం

ప్రజల సమస్యల కోసం ఇకముందూ పోరాడుతాం

లొంగిన మావోయిస్ట్‌లు దేవీజీ, రాజిరెడ్డి వెల్లడి

3




# కేరళ.. ఇక కేరళం

**కేంద్ర కేబినేట్ తీర్మానం**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి24:
కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర క్యాబినెట్ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇకపై రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలిచేలా సంబంధిత బిల్లుకు కేంద్ర మంత్రి మండలి

మిగతా 2లో



# శశికళ కొత్త పార్టీ

**త్వరలోనే పేరును ప్రకటిస్తానని వెల్లడి**

చెన్నై, ఫిబ్రవరి24:
తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నేత శశికళ కీలక ప్రకటన చేశారు. తమిళనాట కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు

మిగతా 2లో



ఆరోగ్య, బీమా పథకాలపై

# ఉద్యోగుల హర్షం

**సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాల నాయకులు**

హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):
ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు

మిగతా 2లో



రెండేళ్లుగా దేవాదుల నుంచి

# ఒక్క ఎకరా పారలేదు

**సాగునీరు అందించిన పాపాన పోలేదు**

**నత్తనడకన వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణం**

**అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం**

**వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు**

వరంగల్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి

మిగతా 2లో



# 5 నిమిషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

**అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి**

**పకడ్బందీగా ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్**

హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):
రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ విOడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో

మిగతా 2లో

మరోసారి నిన్ను

# జైలుకు పంపడం తప్పదు

**సీఎం రేవంత్ అరచాకాలను ఇక సహించేది లేదు**

**మా నేతలను జైలులో పెడితే భయపడబోం**

**బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కేటీఆర్**



ఆదిలాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):
ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా

మిగతా 2లో

# అంబర్‌పేటలో తీవ్ర విషాదం

**కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య**

**హోటల్ నడుపుతూ దర్జాగా బతుకుతున్న కుటుంబం**

**ఆర్థిక సమస్యలే కారణమంటూ సూసైడ్ నోట్**

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):
హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులను భర్త రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), కుమారుడు శశాంక్ (24)గా గుర్తించారు. తొలుత మాధవిని రామరాజు, శశాంక్ ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం వారిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. హోటల్ వ్యాపారంలో నష్టం, అప్పుల వారి వేధింపులతో

మిగతా 2లో

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'



**ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా**

**తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ ` ప్యూర్ ` రేర్'**

**'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**

3


వికలాంగులకు బస్సుల్లో

# ఉచిత ప్రయాణం

**ప్రభుత్వ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలి**

**ప్రజల్లో విశ్వాసం కోసం బాధ్యతగా పనిచేయాలి**

**కేబినెట్ భేటీలో మంత్రులతో సీఎం చంద్రబాబు**



అమరావతి, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):
ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు చేరేలా మంత్రులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని

మిగతా 2లో

కట్టెల పొయ్యిలో వేసి..

# బాలుడి దారుణ హత్య

**రెండు నెలల చిన్నారిపై కన్నతల్లి కర్కశత్వం**



హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):
దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని క్టటెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు

మిగతా 2లో

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు




**అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోదీ**

**మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్**

3

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
బుధవారం 25 ఫిబ్రవరి 2026
quicktodaynews.com


తరువాయి పేజీ..



## ఆరోగ్య, బీమా పథకాలపై
# ఉద్యోగుల హర్షం

తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## రెండేళ్లుగా దేవాదుల నుంచి
# ఒక్క ఎకరా పారలేదు

విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆరఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆరఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆరఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

# కేరళ.. ఇక కేరళం

ఆమోదం తెలిపింది. మలయాళీ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా నిర్ణయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. తమ రాష్ట్రం పేరును మార్చాలనే ప్రతిపాదనలు మలయాళీ ప్రజల నుంచి ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కేరళను మలయాళంలో 'కేరళం' అని పిలుస్తారని.. ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ 2023లో ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అయితే.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కొన్ని మార్పుల అనంతరం కేరళ అసెంబ్లీ మరోసారి ఆ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ఇది ఇన్నాళ్లూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఎట్టకేలకు మంగళవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఢిల్లీలో ఇటీవల ప్రారంభమైన నూతన 'సేవా తీర్థం' భవనంలో జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశం ఇది. మొదటి తీర్మానాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమీక్షించిన అనంతరం.. కొన్ని సాంకేతిక మార్పులతో కేరళ అసెంబ్లీ రెండోసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్.. రాజ్యాంగంలోని మూడో అధికరణ ప్రకారం.. ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చిన అన్ని భాషలలో 'కేరళం'గా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. మలయాళంలో రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, జాతీయ స్వాతంత్య్ర పోరాట సమయం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా ఉద్భవించిందని అన్నారు.

## అంబర్‌పేటలో
# తీవ్ర విషాదం

ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. వీరు ఎన్నో ఏళ్లుగా హోటల్ బిజినెస్ చేస్తున్నారు. కానీ ఏం కష్టం వచ్చిందో తెలియదు? అర్ధాంతరంగా ఈ కుటుంబం తనువు చాలించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. తమ మృతికి ఆర్థిక భారం కారణం అంటూ సూసైడ్ నోట్ రాశారు. నిజంగానే వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయా? లేక పరువు పోతుందేమోనన్న భయంతో ముగ్గురు సూసైడ్‌కు పాల్పడ్డారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అంబర్ పేట్ లోని బాపూజీ నగర్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ల్యాండ్ మార్క్ హోటల్ యజమాని కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య పాల్పడ్డారు. మృతులను రామ్‌రాజ్, మాధవి, శశాంక్‌గా గుర్తించారు. హైదరాబాద్ అంబర్ పేట్‌లో ల్యాండ్‌మార్క్ హోటల్ యజమాని రామ్‌రాజ్ ఫ్యామిలీ సూసైడ్ చేసుకున్న వార్త స్థానికంగా కలకలం సృష్టించింది. రామ్ రాజ్ ఫ్యామిలీ ఎన్నో ఏళ్లుగా అంబర్‌పేట్‌లోనే నివాసం ఉంటున్నారు. సొంతిల్లు.. పెద్ద భవనం.. కోట్లలో ఆస్తులు ఉన్నాయి. కానీ ముగ్గురు సూసైడ్ చేసుకోవడంపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.. రామ్ రాజ్ ముందు భార్య మాధవిని చంపి, అనంతరం తానూ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. మరోవైపు రామ్‌రాజ్ కుమారుడు శశాంక్ తన ఎడమ చేయి కోసుకుని సూసైడ్ చేసుకున్నాడు. కానీ అతను చనిపోకపోవడంతో ఇంట్లోనే ఉరేసుకున్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం నుంచి పోలీసులు సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నట్టు రామ్‌రాజ్ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు తెలిపారు. తన ఆస్తులు మొత్తం తన కూతురికేనంటూ వీలునామా కూడా రాసినట్లు సమాచారం. ప్రస్తుతం రామ్‌రాజ్ కూతురు అమూల్య కొంపల్లిలో ఉంటున్నట్లు తెలుస్తోంది. సూసైడ్ నోట్ ఆధారంగా విచారణ చేస్తున్నారు పోలీసులు. రామ్‌రాజ్ కూతురు ఏదైనా కోణంలో అనుమానం వ్యక్తం చేస్తే.. ఆ దిశగా కూడా విచారణ చేస్తామని చెప్పారు పోలీసులు. ల్యాండ్‌మార్క్ హోటల్ యజమాని కుటుంబం మృతిపై రామ్‌రాజ్ అన్న జగదీశ్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆర్థిక ఇబ్బందులు పెద్ద సమస్య కాదని, తమది వెల్ సెటిల్డ్ కుటుంబం అని చెప్పారు. తమకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేవంటున్నారు జగదీష్. నా తమ్ముడు ఫ్యామిలీ సూసైడ్ ఎందుకు చేసుకున్నారో.. అసలు ఏం జరిగిందో తెలియడం లేదని కంటతడి పెట్టారు. మరోవైపు తెల్లవారు 3 గంటల 15 నిమిషాలకు రవి అనే మిత్రుడికి రామ్ రాజ్ వాట్సాప్‌లో సూసైడ్ చేసుకున్నామని మెసేజ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తన మిత్రుడు రామ్ రాజ్ ఇంటికి వచ్చి చూసేసరికి భార్యభర్తలు ఇద్దరు ఉరేసుకుని కనిపించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు రవి. రామ్ రాజ్.. అంబర్‌పేట్‌లో ల్యాండ్ మార్క్ హోటల్, మల్లేపల్లిలో బిరియాని సెంటర్, మల్లాపూర్‌లో కింగ్స్ హోటల్, చక్రిపురంలో మరొక హోటల్ నిర్వహిస్తున్నారు. ఐతే ఎవరైనా అప్పులు ఇచ్చిన వారు భయపెడితే చనిపోయారా? ఎవరైనా భయపెట్టారా? ఇలా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు పోలీసులు.

# అజ్ఞాతం వీడిన ఆ నలుగురు

పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984`89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో




సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010`16 మధ్య ఛత్తీస్‌గఢ్`ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆరఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999`2000లో ఏటూరునాగారం`మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.



## మరోసారి నిన్ను
# జైలుకు పంపడం తప్పదు

జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆరఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆరఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆరఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆరఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.

## కట్టెల పొయ్యిలో వేసి..
# బాలుడి దారుణ హత్య

సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బిహార్ కు చెందిన కుటుంబం బౌరంపేట్‌లోని ఓ కన్‌స్ట్రక్షన్ సైట్ వద్ద పని చేస్తున్నట్లు సమాచారం.నవమోసాలు మోసిన బిడ్డను అతి దారుణంగా చంపడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు పసిబిడ్డను చంపడానికి ఆమెకు మనస్సు ఎలా వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లి ఇలా ఎందుకు చేసిందో తెలియాల్సి ఉంది. అలానే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు వివరాలు సేకరించారు.

# శశికళ కొత్త పార్టీ

ప్రకటించారు. జయలలిత జయంతి సందర్భంగా రామనాథపురంలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో కొత్త పార్టీ ప్రకటన చేశారు. కొత్త రాజకీయ చరిత్రను మనం చూడబోతున్నామని, కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ద్రవిడ ఉద్యమం స్ఫూర్తితో అన్నాదురై, పురట్చి తలైవర్ ఎంజీఆర్, పురట్చి తలైవి అమ్మ అడుగుజాడల్లో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. పేదలు, బడుగు వర్గాలు, సామాన్య ప్రజానీకం కోసం పార్టీ పాటుపడుతుందని, శత్రువులు, ద్రోహులను ఏరివేస్తామని శశికళ తెలిపారు. పార్టీ జెండాను ఈ సందర్భంగా శశికళ ఆవిష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగులు కలిగి, అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చిత్తరువులతో ఈ జెండా రూపొందింది. పార్టీ పేరును త్వరలోనే ప్రకటిస్తామని శశికళ తెలిపారు.

## వికలాంగులకు బస్సుల్లో
# ఉచిత ప్రయాణం

సీఎం దిశానిర్దేశర చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతి ఇంటికీ చేరినట్లే అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అసెంబ్లీలో తమ శాఖలపై పూర్తి అవగాహనతో సమాధానాలు ఇవ్వాలని, స్టేట్మెంట్లు స్పష్టంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. శాఖలపై మరింత పట్టు సాధించి ప్రజలకు సరిగ్గా వివరించాల్సిన బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేశారు. వికలాంగుల ధ్రువపత్రాలు కలిగిన వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఈ నెల 28న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీకాకుళంలో డయేరియా కేసులు, రాజమండ్రిలో కల్తీ పాలు ఘటనలకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని హెచ్చరించారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేల ప్రసంగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో విశ్లేషిస్తున్నామని సీఎం వెల్లడించారు. అసెంబ్లీలో ఎవరు ఎలా మాట్లాడుతున్నారో, ప్రజలకు ఎంత ఉపయోగపడుతున్నారో పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అంతా సమర్థవంతంగా పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు.

## 5 నిమిషాల
# ఆలస్యాన్ని పరిగణిస్తాం



కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెంట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమర్జెన్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

RNI NO : TELTEL/2023/86487


# క్విక్ టుడే

# QUICK TODAY

బుధవారం 25 ఫిబ్రవరి 2026

quicktodaynews.com





## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

**భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు**

**పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరు కానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

## ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం

**ప్రజల సమస్యల కోసం ఇకముందూ పోరాడుతాం**

**లొంగిన మావోయిస్టులు దేవీజీ, రాజిరెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

మావోయిస్ట్ పార్టీకి చెందిన అగ్రనేతలు డిజిపి ఎదుట లొంగిపోయారు. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఈ సందర్భంగా దేవ్‌జీ మీడియాతో మాట్లాడుతూ.. 'అనారోగ్య కారణాల రీత్యా నేను లొంగిపోయాను. రహస్య జీవితం నుంచి బహిరంగ జీవితం గడపాలని భావిస్తున్నాను. దశాబ్దాల కాలం నుంచి నేను నమ్మిన సిద్ధాంతాల ప్రకారమే ప్రజల కోసం పనిచేస్తాను. ప్రజల సమస్యలపై ప్రజల్లో ఉండి పోరాటం చేస్తాను. త్వరలో రాజకీయ ప్రవేశం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భావిస్తున్నాను. మీరు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. నేను ఏది మాట్లాడినా అపార్థాలకు దారితీసే విధంగా ఉంటుంది. నేను రాజకీయ జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీరడిగే ప్రశ్నలకు నేను చెప్పే జవాబు.. రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించవద్దని అన్ని విషయాలు పంచుకోవడం లేదు' అని అన్నారు. మల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. చట్ట ప్రకారమే పోరాటం చేయాలని లొంగిపోయాం. మావోయిజం అనేది ఎప్పటికీ అంతం కాదు. కొన్ని ప్రశ్నలను ప్రభుత్వంతో చర్చిస్తాం. త్వరలో అన్ని ప్రశ్నలకు జవాబు చెప్తాం' అని అన్నారు.

## కోటి ఎస్‌బీఐ ఏటీఎం కాల్పుల ఘటన

**కేసును ఛేదించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు**

**నిందితులను వేటాడి పట్టుకున్న బృందాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

నగరంలోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద గత నెలలో కాల్పులు జరిగిన కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించారు. ఈ కాల్పులకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వారిని పోలీసులు విచారిస్తున్నారు. జనవరి 31న కోఠి ఎస్‌బీఐలో నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన రిన్షద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అనంతరం అతడి వద్దనున్న రూ. 6 లక్షల నగదుతో పాటు బాధితుడి వాహనాన్నీ తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో రిన్షద్ కాలికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రిన్షద్‌ను ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌బీఐ ఏటీఎం ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ చోరీ అనంతరం నిందితులు కాచిగూడ డీమార్ట్ సమీపంలోని ప్రార్థనా మందిరంలోకి వెళ్లి.. దుస్తులు మార్చుకున్నట్లు గుర్తించారు. తర్వాత వాహనాన్ని రైల్వే స్టేషన్ వద్ద వదిలేసి పరారయ్యారు. అక్కడి నుంచి వారు రైలెక్కి పారిపోయారా? లేక బస్సు కానీ ఇతర వాహనంలో కానీ వెళ్లారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలా నిందితుల్లో ఒకరిని ఫిబ్రవరి 16న హరియాణాలో అరెస్ట్ చేశారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అందుకోసం ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా రాష్ట్రాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు గాలించి ఎట్టకేలకు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో నకిలీ టీ పౌడర్ అమ్మకాలు

**తయారీదారును పట్టుకున్న పోలీసులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్ణోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు . అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్, 138 కిలోల కోకోపీట్ మిక్స్, 800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్, డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు.

### ఇంటర్, టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ సేవలు

**హాల్‌టిక్కెట్ చూపిస్తే కోరిన చోట స్టాప్**

**హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పదో తరగతి, ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు చూపిస్తే కోరిన చోట బస్సు ఆపేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు జరగనుండటంతో.. పరీక్షల సమయంలో అదనంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకున్నట్టు ఆర్టీసీ అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు బస్సుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

**ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా**

**తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ ` ప్యూర్ ` రేర్'**

**'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ ` ప్యూర్ ` రేర' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసీలోనూ పాగా వేస్తాం

**ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం**

**కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి**



**హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

జీహెచఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గోల్డెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను
ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆరఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## పదేళ్లుగా ఒకే వ్యక్తి పాల పంపిణీ

**16న 110 కుటుంబాలకు పాల సరఫరా**

**పాల కల్తీపై విచారణ సాగుతోంది**

**ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్**



**అమరావతి, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా.. వారిలో ఐదుగురుబి మృతి చెందారు. ఈ వ్యవహారంపై ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ మీడియా సమావేశం నిర్వహించారు. బాధితులు ఆ వ్యక్తి నుంచి పదేళ్లుగా పాలు పోయించుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల పాల రుచిలో తేడా వచ్చిందని, వాంతులు కావడంతో అస్వస్థతకు గురై వివిధ ఆస్పత్రుల్లో చేరినట్లు చెప్పారు. బాధితులు ఒకే ప్రాంతం నుంచి రావడంతో వైద్యులకు అనుమానం వచ్చింది. పాలు తాగడం వల్లే ఇలా జరిగిందని వారు అధికారులకు చెప్పారు. ఈ నెల 16న ఆ వ్యక్తి 110 కుటుంబాలకు పాలు పోశారు. 315 మంది నుంచి రక్త నమూనాలు సేకరించాం. కొన్ని పరీక్షలు చేయించాం. నివేదికలు రావాల్సి ఉందన్నారు. పోలీసు ఫోరెన్సిక్ బృందం కూడా నమూనాలు సేకరించింది. కూలెంట్ లీకేజీనే ప్రస్తుత పరిస్థితికి కారణమని ప్రాథమికంగా అంచనాకు వచ్చాం. బాధితుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. వారు కోలుకునేందుకు మెరుగైన ఔషధాలు ఇస్తున్నాం. ఆయా ప్రాంతాల్లో మరో నెలపాటు పరిస్థితులు పర్యవేక్షిస్తాం. పాల కల్తీ ఎలా జరిగిందనేది విచారణలో తేలుతుంది. కూలెంట్ ఉన్నచోటే ఏదైనా జరిగిందా? అని మాకు అనుమానం ఉందని వీరపాండియన్ వివరించారు. రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనలో విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న ఆరేళ్ల బాలుడు మృతి.. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మరో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోదీ**

**మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్**



**భోపాల్, ఫిబ్రవరి24:**

భారత్`అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

సంపాదకీయం

# ప్రజల పాలిట పాలకూట విషం!

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బల వుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవు తున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతా యన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయి స్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘ టితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిప శువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమ హేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్ర మత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవస రాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసా యనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

# ఎంతకాలం ఉంటానో తెలియదు

## అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు

## నన్ను చంపడానికి అందరూ కాచుక్కూ చున్నారు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య



**వాషింగ్టన్, ఫిబ్రవరి24:**
నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్‌ఎ‌లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబ డేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?‘ అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్‌ఎ‌లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు.2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానా స్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

# మావోయిస్టు అగ్రనేత గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

## నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు



**హైదరాబాద్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**
కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడు తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపో నున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎసఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రె గుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. 2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

# ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

## యూత్ కాంగ్రెస్ చిల్లర చేష్టలపై విమర్శలు

## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్






**న్యూఢిల్లీ, ఫిబ్రవరి24:**
ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ‌షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. 'ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు,అది ప్రజాస్వామ్య ఆయుధం' అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతియుతం గా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను 'నేక్డ్ యాంటీ‌ఇండియా ప్రొటెస్ట' అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను యాంటీ‌ఇండియా, యాంటీ‌గ్రోత్ పార్టీగా విమర్శించారు.

# నెయ్యి సేకరణలో 2020లో నిబంధనలు మార్పు

## కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పిఎస్‌లో కేసు

## అసెంబ్లీలో కల్తీ లడ్డూ కేసు వివరాలు వెల్లడించిన ఆనం



**అమరావతి, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**
తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలిపారు. అనంతరం సీనియర్ అధికారులతో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటైందని చెప్పారు. ఆ తర్వాత సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్‌ను పునర్ వ్యవస్థీకరించినట్లు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో మంత్రి మాట్లాడారు. 2014నుంచి ఈ‌టెండర్ల ద్వారా అగ్‌మార్క్ స్పెషల్ ఆవు నెయ్యిని తితిదే సేకరిస్తోంది. కమిటీ సిఫార్సుల ఆధారంగా 2019లో టెండర్ నిబంధనలను బలోపేతం చేశారు. ఆ తర్వాత 2020లో సేకరణ నిబంధనలను మార్చారు. 5 నెలల వ్యవధిలోనే వాటిని సవ రించినట్లు తేలింది. నిర్వహణ అనుభవాన్ని 3 ఏళ్ల నుంచి ఏడాదికి.. వార్షిక టర్నోవర్ అవసరాన్ని తగ్గించారు. ఆవు పాల కొవ్వు ఉత్పత్తి ప్రమాణాలను తగ్గించారు. తప్పనిసరి పాల సేకరణ నిబంధనను తొలగించారు. సమగ్ర అధ్యయనం, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా సడలింపు చేశారు. అనుభవం లేని డెయిరీల ప్రవేశానికి ఇది దోహదపడినట్లు సిట్ గమనించింది. భోలేబాబా, వైష్ణవి సంస్థలతో పాటు ఇతర నిందితుల డెయిరీలు తక్కువ ధరను కోట్ చేయడం ప్రారంభించాయి. భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పేర్కొన్నప్పటికీ బిడ్డర్ల సంఖ్య గణనీయంగా పెరగలేదు. కొన్ని నిర్దిష్ట సరఫరా దారులకు మాత్రమే అసమానంగా ప్రయోజనం చేకూర్చినట్లు ఈ సడలింపు ద్వారా తెలుస్తోంది‘అని ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
బుధవారం 25 ఫిబ్రవరి 2026
quicktodaynews.com


## యామిని పుట్టినరోజు సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోలో అన్నదాన కార్యక్రమం



**జనగామ, ఫిబ్రవరి 24 (క్విక్ టుడే న్యూస్):**

మంగళవారం రోజు బచ్చన్నపేట గ్రామ నివాసి కర్రీ యామిని పుట్టినరోజు సందర్భంగా మానవతా దృక్పథంతో జనగామ ఏరియా ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు అన్న ప్రసాద వితరణ నిరుపేదలకు అందించినందుకు కర్రీ యామిని కుటుంబ సభ్యులకి అమ్మ పౌండేషన్ టీం తరుపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్ , గుగులోత్ ప్రభాకర్ బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, ,కొయ్యడ విశ్వ దివ్య బ్లేస్సి ,, తదితరులు పాల్గొన్నారు

## ఇంజనీరింగ్ అధికారులతో సమగ్ర రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే పాయం..




**పినపాక ఆర్ సీ ఫిబ్రవరి, 24 (క్విక్ టు డే న్యూస్).**




తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ సొసైటీనియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికారులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్షించారు.ప్రస్తుతం పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎప్పటికల్లా పూర్తి చేయగలరు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు ఏవి,కొత్తగా చేపట్టా ల్సిన అభివృద్ధి కార్యక్రమాల అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి శాఖ అధికారిని వారి పనుల పూర్తి తేదీలను స్పష్టంగా తెలపాలని ఆదేశిస్తూ,నిర్ణయించిన గడువులోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం,అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాల ని సూచించారు.ఈ సమావేశం ద్వారా అభివృద్ధి పనుల్లో వేగం పెంచి,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నే సమీక్ష కొనసాగిందని తెలిపారు.కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాల ఇ ఇ లు,డీఇ లు మరియు ఏఇ లు పాల్గొన్నారు.

## బీసీ కులాలపై అగ్రకుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### బీసీ సంఘం నాయకులు నాగవెల్లి మధు



**వేములపల్లి,పిబ్రవరి 24(క్విక్ టుడే )**

నాగర్ కర్నూల్ లోని కొమ్మెర మల్లన్న జాతర సందర్భంగ బిసికులాలపై(చాకలి) అగ్రకులాలకు చెందినటువంటి రెడ్డి కులస్తుల దాడిని వేములపల్లి బీసీ సంఘం నాయకులు నాగవెల్లి మధు తీవ్రంగాఖండించారు.నాగరికత నేర్చుకున్న ఈ సమాజంలో ఇంకా కులాల పేరుతో దాడులు చేయడం హేమమైన చర్య అని అన్నారు.కొమ్మర మల్లన్న జాతర సందర్భంగ చాకలి కులానికి చెందిన కుటుంబం దేవుని దర్శనానికి వెళ్లిన సందర్భంగా అక్కడే ఉన్న కొంతమంది అగ్రకులానికి చెందిన కొందరు వారిని దర్శనానికి డబ్బులు కట్టాలి అని అడగడంతో ఎవరిని అడగని డబ్బులు మమ్ములనే ఎందుకు అడుగుతున్నారు అని అనడంతో అగ్రకులాలకు చెందిన మమ్ములనే ప్రశ్నిస్తావా అని వారి కుటుంబాన్ని దారుణంగా కొట్టడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ఆ కుటుంబం పై దాడి చేసే క్రమంలో అందులోని ఒక రేడునెలల బాలింత తమ కుటుంబంపై దాడి ఆపమని తన రెండు నెలల పసికందును వారికి చూపియగ అగ్రకులంలోని ఒకరు జాలి అనేది కూడా లేకుండా ఆపసికందుని అమానుషంగా కాలితో తన్నడంతో చనిపోవడం జరిగిందని బాధితులు చెప్పడంతో ప్రతి ఒక్కరి హృదయాలు చలించి పోయాయాని అన్నారు.ఈ దాడిని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఖండించాలని అలాగే దాడి చేసిన వారిపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అడవిని కబ్జా చేసిన వారు ఊరిని కబ్జా చేయలేరా...

**ఫారెస్ట్ అధికారుల అక్రమాల నిరసనకు, 28న అటవీ శాఖ కార్యాలయం ముట్టడి.**

**భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి, ఆలేం కోటి, పూనం సరోజ**



**పినపాక ఆర్ సీ ఫిబ్రవరి 24, (క్విక్ టు డే న్యూస్).**

మణుగూరు పట్టణానికి చెందిన గుట్ట మల్లారం వద్ద ఇసుక లారీల రవాణా కోసం అడివి లోని పచ్చని వృక్షాలు,చెట్లను నాశనం చేసి,ఎవరి మాటలులెక్క చెయ్య కుండా పట్టణప్రజలు, చూస్తుండగా,లారీలతో గ్రావెల్ మట్టి రాళ్ళుపోసి రోడ్డువేసిన ప్పుడు రూల్స్ మర్చిపోయారా అని అటవీశాఖ అధికారులను ఈ సందర్భంగా ప్రశ్నించారు. అంబేద్కర్ సెంటర్లోని రేణుక అక్షర మహిళా మండలి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలేం కోటి,మహిళా మండలి అధ్యక్షురాలు పూనంసరోజ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి మాట్లాడుతూ,ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అడవిలో భారీ యంత్రాలతో రోడ్డును ఎలా నిర్మించారో చెప్పాలన్నారు. అడవిలో రోడ్డు ఉందని దొంగ పత్రాలు సృష్టించి బడా బాబులతో చేతులు కలిపి అక్రమంగా రోడ్డు నిర్మాణానికి అవకాశం కల్పించిన అవినీతి అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ఇసుక ర్యాంపుల కోసం అక్రమంగా నిర్మించిన రోడ్డు గురించి మణుగూరు పట్టణానికి చెందిన రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు భారీ ఎత్తున పత్రికా ముఖంగా ప్రకటనలో ఇవ్వడం తో,అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇసుక లారీల రవాణా జరగకుండా వెంటనే జలపా తాలకు రహదారి అని బోర్డు పెట్టిన అధికారులు,తిరిగి అదే బడాబాబులతో చేతులు కలిపి ప్రశ్నించే గొంతుకలను మోసం చేస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.దట టమైన అడవి నీ కూకటివేళ్లతో సహా,భారీ యంత్రాలతో( జేసిబి) కూల్చేసి రోడ్డు నిర్మాణం చేసుకోమని ఉన్నతాధికారులు ఎవరు అనుమతి ఇచ్చారో పత్రాలు చూపించమని ఎఫ్ డి ఓ,ఎఫ్ ఆర్ఓ లను ఎన్నిసార్లు అడిగి నా మాటదాటవే స్తున్నారని అన్నారు.దేశంలో మానవ మనుగడ కోసం ప్రశాంత జీవనం కొనసా గాలంటే స్వచ్ఛమైన గాలి,తాగడానికి పరిశుభ్ర మైన మంచినీరు,ఈ రెండు ఉంటేనే మనిషి జీవిస్తాడు.అలాంటిది స్వచ్ఛమైన గాలిని,త్రాగడానికి మంచినీరు ప్రజలకు దొరకకుండా పచ్చనిచెట్లను నరికేసి భూగర్భ జలాలు అడుగంటి పోయేలా ఇసుక తవ్వకాలు చేస్తూ ఊరిని వల్ల కాడు చేయాలని చూస్తున్నారా అని "గంట" కొట్టి "వీర" ఆంజనేయునికి మొరపెట్టు కున్నా అక్రమ ఇసుకదందా కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామానికి చెంత ఉన్న అడవినే కబ్జా చేసిన వారు,రేపు ఊర్లనే కబ్జా చేయరనే గ్యారెంటీ ఏముంది అని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.అధికారుల కళ్ళు తెరిపించడం కోసం ఆదివాసీ సంఘాలను ఏకంచేసి ఈనెల 28 శనివారం రోజున ఎఫ్డిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని తెలిపారు.ఈసందర్భంగా అటవీ అధికారుల అక్రమాలను మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు.సమావేశంలో మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షు రాలు పూనెం సరోజ,ఎండి షబానా,కోరి శ్యామల,కన్న పురం వసంత,దేరంగుల సుజాత,రెడ్డిబోయిన రేణుక, కన్నపురం శైలజ,లక్కీశెట్టి హేమలత పాల్గొన్నారు.

# 250 మంది భక్తులతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**జనగామ, ఫిబ్రవరి 24 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ భక్తబృందం ఆధ్వర్యంలో జనగామ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి 11 హనుమాన్ దేవాలయాలలో 11 మంగళవారాలు చొప్పున 11 సార్లు మొత్తం 11116 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసి నేడు జనగామ పట్టణంలోని వెంకన్న కుంటలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉద్యాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో నిర్వాహకులు మాదారపు కల్పన-సత్యనారాయణ మరియు పజ్జూరి శారద-లక్ష్మీనరసయ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 250 మంది భక్తులు హాజరై సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. తదనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ అన్నప్రసాదం అందజేయడం







జరిగింది. లిసనాతన ధర్మ పరిరక్షణ కోసం పట్టణంలోని మహిళలంతా ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులు అందరికీ దన్యవాదాలు తెలియజేశారు.

# 27న రైతు సంఘం జిల్లా మహాసభ

### వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో కరపత్రం ఆవిష్కరణ

**జనగామ, ఫిబ్రవరి 24 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా మూడవ మహాసభలు పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 26 27 తేదీలలో నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు ఈ సందర్భంగా మహాసభల కరపత్రాన్ని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు మంగ భీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూక్య చందు నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతు సంఘం నాయకులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ విధానాలపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రైతుల ఆదాయం, దిగుమతులు--ఎగుమతులు, కనీస మద్దతు ధర (ఎంఎస్ పి), సబ్సిడీలు, మార్కెట్ వ్యవస్థ వంటి అంశాలలో ప్రభుత్వాలు సరైన రక్షణ కల్పించడం లేదని ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శ రైతు సంఘం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ఆర్థిక మరియు వాణిజ్య విధానాలు రైతులకు నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉంది. అమెరికా వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా వ్యవసాయ దిగుమతులు పెరిగితే దేశీయ రైతులు పోటీ పడలేరని ఆందోళన. ఎరువులు, డీజిల్, వ్యవసాయ పరికరాల ఖర్చులు పెరగడం వల్ల సాగు వ్యయం అధికమవుతోందని పేర్కొన్నారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ విధానాల్లో కార్పొరేట్ ప్రభావం పెరుగుతోందని విమర్శిస్తున్నారు. ఈ అంశాల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ విధానాలను రైతు సంఘం ప్రశ్నిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై విమర్శ రాష్ట్ర స్థాయిలో కూడా రైతులకు పూర్తి రక్షణ లభించడం లేదని సంఘం అభిప్రాయపడింది. పంటల ధరలు స్థిరంగా లేకపోవడం మార్కెట్ యార్డుల్లో మౌలిక సదుపాయాల లోపం పంటల కొనుగోలులో ఆలస్యం పంట నష్ట పరిహారం సరైన స్థాయిలో లేకపోవడంఅలాగే బోనస్, సబ్సిడీల విషయంలో రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆర్థిక విధానాలపై అభ్యంతరాలుఅదేవిధంగా దిగుమతి సుంకాలు తగ్గించడం వల్ల దేశీయ ఉత్పత్తులకు నష్టం వ్యవసాయ ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం చిన్న రైతులు అప్పుల బారిన పడటం ఈ అంశాల్లో కేంద్ర ఆర్థిక విధానాలపై కూడా విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విధానాలపై స్పష్టత కోరుతున్నారు. రైతు సంఘం ప్రధాన డిమాండ్లుఎంఎస్ పి కు చట్టబద్ధ హామీ వ్యవసాయ దిగుమతుల నియంత్రణ రైతు రుణమాఫీ మరియు సబ్సిడీల పెంపు మార్కెట్ వ్యవస్థ బలోపేతం చిన్న రైతులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని అన్నారు. రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు ఉర్సుల కుమార్ నర్సింహులు సోనబోయిన యాదగిరి చెవ్వ సత్తయ్య చౌడబోయిన రాములు సోనబోయిన కిష్టయ్య మర్తాల భాస్కర్ గూగులోతు హట్యా తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

బుధవారం 25 ఫిబ్రవరి 2026

quicktodaynews.com



# ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయండి

## - ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు

## విన్నవించిన ఏపీటీఎఫ్



**అనంతపురం, ఫిబ్రవరి 24, (క్విక్ టుడే న్యూస్) :** ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని , ఈ విషయమై పార్లమెంట్ ఉభయ సభల్లోనూ మాట్లాడాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ సభ్యులు కోరారు. టెట్ నుంచి మినహాయింపు కోరుతూ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు మంగళవారం ఏపీటీఎఫ్ సంఘం వారు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఎంపీ స్పందిస్తూ టెట్ మినహాయింపు విషయాన్ని పార్లమెంట్లో ఖచ్చితంగా ప్రస్తావిస్తానని, ఉపాధ్యాయులకు తప్పకుండా న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, రాష్ట్ర జీవోల కమిటీ మెంబర్ గురురాజా, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రామకృష్ణ, శింగనమల సూర్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లు శివారెడ్డి, పుల్లయ్య, మదన్ మోహన్ , జె.వెంకటేశులు, బి రవి,అడిట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, కోదండ, హిమగిరి వరప్రసాద్, సాంస్కృతిక కమిటీ సభ్యులు గోపాల్ నాయక్, అకడమిక్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లప్ప, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు సుబ్బారావు, సంగప్ప, చిదంబర రెడ్డి వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు కార్యకర్తలుపాల్గొన్నారు.

## భాషబోయిన రమ్య

# సీఎం కప్ సిల్వర్ మెడల్



**జనగామ, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

స్పోర్ట్ అథారిటీజ తెలంగాణ నిర్వహించిన సీఎం కప్ గేమ్స్ గ్రామాల నుండి జాతీయస్థాయికి అనే లక్ష్యంతో జరిగిన పోటీలో పోటాపోటీగా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామానికి భాషబోయిన రమ్య కేజీబీవీ హాస్టల్ నర్మెట్ట స్టడీ కరాటే 59 కేటగిరిలో రాష్ట్రస్థాయిలో జనగామ జిల్లాకు సిల్వర్ మెడల్ సంపాదించడం జిల్లాకే గర్వకారణం. దీనికి సహకరించిన డివై ఎస్ఓ. కోదండరాం జి సి డి వో గౌస్య బేగం మేడం ఎంపీడీవో తరిగొప్పుల బి. లావణ్య, ఎంపీడీవో నర్మెట్ట కావ్య శ్రీనివాస్ ఎస్ ఓ మేడం బి .రజిత ఉపాధ్యాయ బృందం పిటి .పగిటిపటి స్వర్ణరాణి మేడశీ జె , కె, ఎ, ఐ కరాటే గచ్చిబౌలి స్టేట్ ఇంచార్జ్ రమేష్ గౌడ్ టిఎస్ కె డి ఎ కరాటే స్టేట్ సెక్రటరి మల్యాల రామస్వామి కోయి ఇండియా వైస్ చైర్మన్ రాపోలు సుదర్శన్. మెడల్ అందించడం జరిగింది జనగామ జిల్లా సెక్రెటరీ మాస్టర్స్ కొయ్యడ రవి యాటెల్లి విక్రాంత్ ఎరవెల్లి బాబు లను కలెక్టర్ రిజ్వాన్ పాషా గారు ప్రశంసలు కురిపించారు భరోసా ఇచ్చారు.

# చేపూరి ముత్యం నిర్మల పెళ్లిరోజున అన్నదానం



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 24( క్విక్ టుడే న్యూస్ ):**


నల్లగొండ చండూరు వాస్తవ్యులు చేపూరి ముత్యం,నిర్మల పెళ్లిరోజు సందర్భంగా వారి కుమారులు చేపూరి శశికర్ ఆకాష్ మరియు కుటుంబ సభ్యుల చే అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిత్యం ఉచిత భోజనం మనం స్వచ్ఛంద సంస్థ లో 500రోజున నిరుపేదలకు నిస్సహాయ్యులకు బిక్షాటన చేసేవారికి బాటసారులకు అన్నదానం జరిపించారు.మనంలో చోళ్లేటి సాయిరాం తరుపున 6వ సారి అన్నదానం చెయ్యడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. ముత్యం మాట్లాడుతూ నా యొక్క ప్రతి ముఖ్యమైన రోజులని ప్రతి చోట నిరుపేదల ఆకలి తీర్చటానికే మాత్రమే ఇష్టపడతాను.ఈ సృష్టిలో ఆకలి కీ మించిన లోటు ఇంకోటి ఉండదు అని నమ్మే వ్యక్తి నీ. ప్రతివక్కరు ఆకలితో ఉండకూడదు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో నానమ్మ భవాని, అమ్మమ్మ రాజేశ్వరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ

# ఆవరణలో పొంచి ఉన్న ప్రమాదం

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 24( క్విక్ టుడే న్యూస్ ):**

మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. అకాల వర్షం పడుతుండగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.




# మోడల్ స్కూల్ ఎంట్రన్స్‌పై అవగాహన

## ప్రచారంలో పాల్గొన్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తూర్పింటి నరేష్‌కుమార్

**పెబ్బేర్, ఫిబ్రవరి24 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ ఆరవ తరగతి లో వంద సీట్లకు గాను ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు గాను ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవడం మొదలైంది. ప్రస్తుతం చదువుతున్న తరగతి బోనఫైడ్ కులం ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో పాటుగా ఎస్సీ ఎస్టీ బిసి విద్యార్థులకు 125 రూపాయల ఫీజు ఓసి విద్యార్థులకు 200 రూపాయల ఫీజుతో మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేది ఫిబ్రవరి 28. ప్రవేశ పరీక్ష తేదీ 19 ఏప్రిల్ 2026. ఆరవ తరగతికి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుంది. మోడల్ స్కూల్ అడ్మిషన్ అడ్మిషన్స్ ప్రవేశ పరీక్ష కోసం ప్రచారంలో భాగంగా మంగళవారం రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో తోమాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రచారం చేయడం జరిగింది. ప్రచారంలో భాగంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ వసతులతో కూడిన మోడల్ స్కూల్ లో ప్రతి విద్యార్థి చేరాలని అటల్ థింకరింగ్ ల్యాబ్, డిజిటల్ బోధన, టి జి ఎస్ ఆర్ టి సి బస్సు సదుపాయం, లైబ్రరీ వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రచారంలో భాగంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పెబ్బేర్ ఎంఈఓ జయరాం సార్ ను కలవడం జరిగింది. ఈ ప్రచారంలో మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్ పాల్గొన్నారు.పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ కు సన్మానంఅనంతరం పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి లను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్ ఘనంగా శాలువాతో సన్మానించారు.








# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**శివ్వంపేట, ఫిబ్రవరి 24 (క్విక్ టు డే న్యూస్):**

శివ్వంపేట మండల కేంద్రంలోని చిన్నగొట్టిముక్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హర్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యుత్ శాఖ డి ఈ రాజ నర్స్ సహకారంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుమారుగా 40 మందికి పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చా నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ట్రస్ట్ వారు విద్యాసామాగ్రి అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చా నాయక్, ఉపాధ్యాయులు ఇందుమతి, జి.వి సుబ్బారెడ్డి, రాజేందర్ రెడ్డి, నారాయణ గౌడ్, సత్యనారాయణ, సంధ్యారాణి, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడి సేవా స్ఫూర్తి దర్దేపల్లి

## -పాఠశాలకు ఎల్ ఈ డి టీవీ బహూకరణ

**పాలకుర్తి ఫిబ్రవరి 24(క్విక్ టు డే న్యూస్ ):**

పాలకుర్తి మండలంలోని ప్రాథమిక పాఠశాల దర్దేపల్లిలో సేవా భావంతో గుర్తుండిపోయే కార్యక్రమం జరిగింది. జనవరి 31, 2026న ఎల్ ఎఫ్ ఎల్ హెడ్‌మాస్టర్‌గా ఉద్యోగ విరమణ పొందిన వడిచెర్ల సుధాకర్ , 1 నుండి 5వ తరగతి విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం పాఠశాలకు రూ.12,000 విలువైన 32 ఇంచుల ఎల్ ఈ డి టీవీని బహూకరించారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మెరుగైన బోధన అందించాలని సంకల్పంతో ఈ టీవీని అందజేయడం విశేషం. సుధాకర్ సేవా స్ఫూర్తిని పాఠశాల హెచ్ఎం దేవగిరి సూర్యప్రకాష్ , ఉపాధ్యాయులు పి. వెంకట నర్సయ్య, బి. నాగజ్యోతి అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సుధాకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా॥ కె. వెంకటేశం , పి. వెంకట నర్సయ్య , బి. నాగజ్యోతి , కె. శ్రీనివాసు , ఏ. ఝాన్సీరాణి పాల్గొన్నారు.విరమణ అనంతరం కూడా విద్యార్థుల పట్ల తన అనురాగాన్ని చాటుకున్న సుధాకర్ ఈ సేవా కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచింది.




# షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో అగ్ని ప్రమాదం

**పాలకుర్తి ఫిబ్రవరి 24(క్విక్ టు డే న్యూస్ ):**

పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం (24-02-2026) విషాదకర ఘటన చోటుచేసుకుంది. పాలకుర్తి లో సినిమా టాకీస్ వెళ్లే మార్గంలో నివసిస్తున్న దుస్సా శివ (మెకానిక్), దుస్సా లక్ష్మి ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆకస్మికంగా మంటలు చెలరేగాయి.మంటలు వేగంగా వ్యాపించి ఇంట్లో ఉన్న గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. అదేవిధంగా శివ స్థానికంగా నిర్వహిస్తున్న "శివ ఆటోమొబైల్స్" కు సంబంధించిన స్పేర్ పార్ట్స్ మరియు ఇతర వస్తువులు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర నష్టాన్ని చవిచూసింది.విషయం తెలుసుకున్న స్థానిక వార్డు సభ్యులు కామారపు సునీల్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి మనోధైర్యం చెప్పి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అధికారులు విద్యుత్ భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచిస్తున్నారు.





# బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం

**కల్వకుర్తి ఫిబ్రవరి 24,**

తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర జాతరలో జరిగిన ఘటనలో బాధితులకు అండగా నిలిచి మద్దతు తెలిపేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఇటీవల కల్వకుర్తిలో మున్సిపల్ ఎలక్షన్ లో విజయం సాధించిన కౌన్సిలర్లను ఈ సందర్భంగా సత్కరించారు. సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైనదని, పసిపాప మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులు మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు హాస్టల్ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆందోళన




**జనగామ, ఫిబ్రవరి 24 (క్విక్ టుడే న్యూస్):**

పాలకుర్తి మండల్ గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ను ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుంది. జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, నాసిరకం ఆహారం, అపరిశుభ్ర మరుగుదొడ్లు, అధ్యాపకుల కొరత వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. అధికారులు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# తాతా మధు అక్రమ అరెస్టును ఖండించిన మధిర బి ఆర్ ఎస్ పార్టీ



**మధిర, ఫిబ్రవరి 24 :**

ఖమ్మం నగర శివారులో కొన్ని వేల మంది పోలీసులతో వెలుగుమట్ల వినోబా నగర్ భూదాన్ భూముల్లో ఉన్నటువంటి పేదల ఇండ్లను తొలగించెందుకు ప్రభుత్వం తీసుకున్న అక్రమ చర్యలను వెంటనే నిలుపుదల చేయాలని ఇండ్ల కూల్చివేతలను అడ్డుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ మధిర టౌన్, రూరల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే తాత మధు ని విడుదల చేయాలని, పేదల ఇండ్ల కూల్చివేతలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, మహాదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, కొఠారి రాఘవరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, కోన నరేందర్, అబ్బూరి రామన్, వంగవీడు మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి, 17వ వార్డు టిఆర్ఎస్ నాయకులు అంగడాల పార్వతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో సిజేరియన్ ప్రసవాల శాతాన్ని తగ్గించే దిశగా

# పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన కీలక సమీక్ష

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) లెనిన్ వత్సల్ టోప్పో.**



**మహబూబాబాద్ ఫిబ్రవరి 24**



మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ ప్రసవాల శాతాన్ని తగ్గించే దిశగా, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన కీలక సమీక్ష సమావేశం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించారు,ఈ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అధ్యక్షతన జరిగింది.జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొన్నారు.ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాల శాతాన్ని, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన సమీక్షించారు.ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ జిల్లా లోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న సి సెక్షన్ ప్రసవాలు, పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యల పైన ప్రారంభ ఉపన్యాసం చేశారు.జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ శస్త్రచికిత్సలు నిర్వహించాలని,సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యం, శిశువుల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, గర్భిణీలకు సరైన కౌన్సెలింగ్ అందించి, వైద్యపరమైన కారణాలు ఉన్నప్పుడే సిజేరియన్ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు సిజేరియన్ రేటును నియంత్రణలో ఉంచి, పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు.పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం జిల్లా లోని స్కానింగ్ సెంటర్ లను తరుచు గా తనిఖీలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా లో ఆడ పిల్లల నిష్పత్తిని పెంచాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కోఆర్డినేటర్ డాక్టర్ చింత రమేశ్ ఐ యం ఏ అద్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, తొర్రూరు అద్యక్షుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి సంబంధిత విభాగాల అధికారులు, వైద్యులు పాల్గొన్నారు. జిల్లాలో సురక్షిత మాతృత్వాన్ని ప్రోత్సహించడం, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించడం లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# హెల్మెట్ ధరించిన వారికి పుష్పాలు లేనివారికి హెల్మెట్ పంపిణీ

### ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

### గోదావరిఖని 1 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో



రామగుండం ఫిబ్రవరి 24 (ప్రజా ప్రతిభ) గోదావరిఖని లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహించే అరైవ్-అలైవ్ రెండవ విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని 1 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మున్సిపల్ టీ జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై,రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని ప్రజలకు, వాహనదారులకు వివరించారు.హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులకు పుష్పాలు అందించి అభినందించారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి హెల్మెట్‌లు పంపిణీ చేసి,భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు సీపీ మాట్లాడుతూ, పోలీసులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చలాన్ విధిస్తారని తెలిపారు. అయితే చలాన్ వల్ల పోలీసులకు లాభనష్టం ఏమీ ఉండదని, కానీ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగితే గాయాలు గానీ,ప్రాణ నష్టం గానీ కలిగి మీకూ,మీ కుటుంబానికీ తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.ఇంటి నుంచి వాహనంతో బయటకు వచ్చిన ప్రతిసారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్‌ను సరిగా ధరించి,సేఫ్టీ లాక్ బిగించి వాహనం నడపాలని తెలిపారు మీ బంధువులు, స్నేహితులు లేదా పరిచయస్తులు ఎవరైనా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే వారికి కూడా హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని తెలియజేయాలని కోరారు.ప్రాణ భద్రత కోసం ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్,మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వన్‌టౌన్ ఎస్సైరమేష్ రాముని, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రపురిలో గరికపాటి ప్రవచనాల జాతర

### భక్తులతో కిటకిటలాడిన మణికంఠ ప్రాంగణం

### ఆధ్యాత్మిక శోభతో పులకించిన మంథని.. అట్టహాసంగా ప్రారంభమైన శోభాయాత్ర

### మూడు రోజుల పాటు జ్ఞాన గంగ.. ఏర్పాట్లు పూర్తి చేసిన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్




**మంథని ప్రతినిధి , ఫిబ్రవరి 24**

మంత్రపురి మంథనిలో పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. మంత్రపురి ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు మణికంఠ కళా ప్రాంగణంలో ఈ ఆధ్యాత్మిక సభలు కొనసాగుతాయి. స్థానిక గాంధీ చౌక్ నుండి కళా ప్రాంగణం వరకు వేద మంత్రోచ్చారణలు, భక్త బృందాల కోలాటాల మధ్య గరికపాటిని పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాతృమూర్తి జయప్రద గారు గరికపాటి వారిని సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ వెల్లడించారు. ఆహ్వాన కమిటీ కన్వీనర్‌గా ఒడ్నాల శ్రీనివాస్, సభ్యులుగా కొంతం సత్యనారాయణ, కొండ శంకర్, విజయలక్ష్మి, నిర్వాహకులుగా అవధాని మోహన్ శర్మ బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముసుకుల సయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్ల పర్యవేక్షణ జరుగుతోంది. గరికపాటి ప్రవచన సందేశాన్ని భక్తులందరూ ప్రశాంతంగా విని ఈ ఆధ్యాత్మిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిటీ కోరింది.



# జనసంచారానికి దూరం, అడవిలో ఏకాకి పోరాటం

### 15 ఏళ్ల వనవాసం ఒకే కుటుంబ నివాసం

### స్పందించిన దాతలు, ఐదు కిలోమీటర్లు నడిచి నిత్యవసరలో పంపిణీ



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 24**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావిడి గుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని పాత గోగులపూడి గ్రామంలో నివసిస్తున్న ఒక కుటుంబం దినస్థితిపై మీడియా కథనాలతో ఎటకేలకు మానవత్వం స్పందించింది. చుట్టూ క్రూరమృగాలు దట్టమైన అడవి జనసంచారానికి 10 కిలోమీటర్ల దూరం అయినా సరే, అడవినే నమ్ముకొని గత 15 సంవత్సరాలుగా ఒకే ఒక కుటుంబం జీవనం సాగిస్తుంది. పరిపాలన సౌలభ్యం కూడా అందరూ ఊర్లు విడిచి వెళ్లిన, రెడ్డయ్య, భార్య లక్ష్మి, కుమారుడు గంగిరెడ్డి మాత్రం తమకు ఈ అడివి లోకమని అక్కడే ఉండిపోయారు. చావైనా బతుకైనా ఇక్కడే అని వారు భీష్మించుకోవడంతో, కనీసం వారికి కనీస అవసరాలు అయినా తీర్చాలని సంకల్పంతో ములకలపల్లి, అశ్వారావుపేట రిపోర్టర్లు ముందుకు వచ్చారు. వారు చేసిన ప్రయత్నం ఫలించి పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి రామావత్ అనిష్ రూపంలో ఒక దాత ముందుకు వచ్చారు. రామవత్ అనీష్ సుమారు 15 వేల రూపాయల విలువైన నిత్యవసర సరుకులు, పండ్లు మరియు తినిబండారాలను అందజేశారు. వీటిని తీసుకొని మీడియా సోదరులు పోతుగంటి క్రాంతి, ఉదయ రాఘవేంద్ర, కామెడీ గుండ్ల సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, వాసం బుచ్చిరాజు, గురుగుంట్ల బాబు రెడ్డి, గోగులపూడి వాసులు తదితరులు గుబ్బల మంగమ్మ ఆలయం నుండి సుమారు 5 కిలోమీటర్లు కాలినడకన ఆ వస్తువులను మోసుకుంటూ దట్టమైన అడవి గుండా ప్రయాణించి పాత గోగులపూడి చేరుకున్నారు. రెడ్డయ్య కుటుంబానికి ఆ వస్తువులను అందజేసి వారికి మేమున్నామనే భరోసా ఇచ్చారు. వారికి శాశ్వత నివాసం కల్పించడమే మా లక్ష్యంగా జనజీవనం లోకి రాలేని ఆ కుటుంబానికి అడవిలోనే అన్ని సౌకర్యాలు కల్పించేలా రాతలతో చర్చిస్తున్నామని తెలిపారు.

**కలెక్టర్, ఐటీడీఏ స్పందించాలి !**

ఒకే కుటుంబం ఎంతటి దీన పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై స్థానికులు నిస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ పీవో స్పందించి ఆ కుటుంబానికి తక్షణ సహాయం అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నారు.

# వివిధ విభాగాల్లో 14 అవార్డుల స్వీకరణ

**మహబూబాబాద్ ఫిబ్రవరి 24**

మహబూబాబాద్ లయన్స్ క్లబ్ నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలకు గాను 14 అవార్డులు లభించాయి. ఈ మేరకు మంగళవారం స్థానిక లయన్స్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డుల వివరాలను క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న వెల్లడించారు.సోమవారం రాత్రి తొర్రూరులో నిర్వహించిన దామెర సేవా సమ్మేళనం పేరిట లయన్స్ రీజియన్ మీట్ జరిగిందని తెలిపారు. ఈ సమ్మేళనంలో ఈ ఏడాది మహబూబాబాద్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డులను క్లబ్ డిస్ట్రిక్ట్ నిర్వాహకుల నుంచి స్వీకరించామన్నారు. సర్వీసెస్ ఎక్సలెన్స్ అవార్డు, సెకండ్ జోన్ చైర్మన్ అవార్డు మాధవపెద్ది వెంకట్ రెడ్డికి, సెకండ్ బెస్ట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బి. వీరన్నకు, థర్డ్ బెస్ట్ క్లబ్ అవార్డు, బెస్ట్ డ్రెస్డ్ లయన్స్ అవార్డు, బెస్ట్ క్యాలెండర్ ఈవెంట్స్ అవార్డు, బాడీ డొనేషన్ , బెస్ట్ రెగ్యులర్ మీటింగ్, థర్డ్ బెస్ట్ గ్లోబల్ కార్సెస్ అవార్డు, థర్డ్ బెస్ట్ హెల్త్ క్యాంపులు, మెంబర్ షిప్ అవార్డు, కమీటెడ్ ట్రెజరర్ అవార్డు కొండపల్లి కరుణాకర్ రెడ్డికి, సెకండ్ బెస్ట్ ఐ బాల్ కలెక్షన్ , పర్మినెంట్ ప్రాజెక్ట్ ల నిర్వహణ తదితర విభాగాల్లో అవార్డులు అందుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్ రెడ్డి, క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సీనియర్ సభ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, పీ.వీ. ప్రసాద్, రావుల రవిచందర్ రెడ్డి, మాటె కాశీనాథ్, సాదుల సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

CINEMA

QUICK TODAY
quicktodaynews.com





## సమంత నూతనోత్తేజం

గత ఏడాది దర్శక నిర్మాత రాజ్ నిడిమోరుతో రెండో వివాహం తర్వాత నూతనోత్తేజంతో కనిపిస్తున్నది సమంత. ఈ నేపథ్యంలో విడాకుల అనంతరం తన మానసిక పరిస్థితి గురించి, రాజ్ నిడిమోరుతో రెండో పెళ్లి తర్వాత పొందిన సాంత్వన గురించి సమంత సోషల్‌మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్ పెట్టింది. ‘విడాకుల అనంతరం ఒక్కసారిగా జీవితమంతా శూన్యంలా అనిపించింది. ఇకముందు ఒకరిపై ఆధారపడి జీవితాన్ని కొనసాగించొద్దనే నిర్ణయానికొచ్చాను. కానీ విధి మరోలా తలచింది. రాజ్‌తో స్నేహం, అతను పంచిన ప్రేమాభిమానాలు నాకు కొత్త జీవితాన్ని పరిచయం చేశాయి. అతని సాంగత్యంలో ఇప్పుడు మరింత ఉన్నతమైన వ్యక్తిగా పరివర్తన చెందాను’ అని చెప్పకొచ్చింది సమంత. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. సమంత తెలుగులో నటిస్తూ నిర్మించిన ‘మా ఇంటి బంగారం’ మే 15న ప్రేక్షకుల ముందుకురానున్నది.




## ముందుగా కోర్టులో ప్రదర్శించండి

**’ది కేరళ స్టోరీ- 2 మూవీపై హైకోర్టు ఆదేశం**

’ది కేరళ స్టోరీ 2’ విడుదలకు ముందు కోర్టులో ప్రదర్శించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. ఈ సినిమాలో కేరళను తప్పుగా చూపించారని ఆరోపణలు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయనే రాష్ట్ర ప్రజల ఆందోళనలను విస్మరించలేమని కోర్టు పేర్కొంది.ఈ సినిమా సెన్సార్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టులు సాధారణంగా సినిమాలకు సంబంధించి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకోదు. కానీ.. ఈ సినిమా టైటిల్‌లో కేరళ రాష్ట్రం పేరు ఉపయోగించారని ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు అంగీకరించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 25న ’ది కేరళ స్టోరీ 2’ను కోర్టులో ప్రదర్శించాలని ఆ తర్వాతే దీని సెన్సార్ విషయంలో నిర్ణయం తీసుకోగలమని తెలిపింది. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఇటీవల ’యూ/ఏ’ సర్టిఫికెట్ జారీ చేసింది. 2023లో వివాదాల నడుమ విడుదలైన ’ది కేరళ స్టోరీ’కి సీక్వెల్‌గా రూపొందింది ’ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ’. టీజర్, ట్రైలర్లు విడుదలయ్యాక ఈ మూవీ కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై స్పందించారు. ఈ సినిమాపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. దీన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కానుంది.

## వారణాసి కోసం జార్జియాకు మహేశ్ బాబు

సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ’వారణాసి’పై దేశవ్యాప్తంగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కథను కె.వి. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్. కాంచి అందిస్తుండగా, మాటలను దేవ కట్టా రచిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. సినిమాలో మహేశ్ బాబు ద్విపాత్రాభినయం చేయనున్నారని సమాచారం. ’రుద్ర’గా శక్తివంతమైన యోధుడిగా, అలాగే పౌరాణిక ఎపిసోడ్‌లో ’రాముడు’గా దర్శనమివ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా ’మందాకినీ’ పాత్రలో నటిస్తుండగా, ప▦థ్వీరాజ్ సుకుమారన్ ’కుంభ’ అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల పరిచయంతోనే సినిమాపై అంచనాలు గరిష్ట స్థాయికి చేరాయి. హైదరాబాద్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన యూనిట్, తదుపరి షెడ్యూల్ కోసం జార్జియాకు వెళుతున్నారు . ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే అడ్వెంచర్ ఎపిసోడ్‌లను విదేశీ లొకేషన్లలో తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. అయితే జార్జియాకి వెళుతున్న మహేష్ బాబుకి భార్య నమ్రత, కూతురు సితార సెండాఫ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ విÖడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇదిలా ఉంటే గ్రాండ్ యాక్షన్ బ్లాక్స్, భారీ సెట్స్ ఈ షెడ్యూల్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయిందని రాజమౌళి వెల్లడించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇది పూర్తిస్థాయి సైన్స్ ఫిక్షన్ సినిమా కాదని, ఫాంటసీ మైథలాజికల్ జానర్‌కే చెందినదని రాజమౌళి తెలిపారు. పురాణాల నేపథ్యాన్ని ఆధునిక యాక్షన్ అడ్వెంచర్ శైలిలో మేళవిస్తూ భిన్న కాలప్రవాహాలను కలిపే కథగా ’వారణాసి’ రూపుదిద్దుకుంటోందని చెప్పారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా మూవీ విడుదల కానుంది.



## కల్కి-2 షూటింగ్‌లో బచ్చన్, కమల్

పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న ’కల్కి 2898 `2’ సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ విÖడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో ’కల్కి 2’ షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుంది. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న ’కల్కి 2898 ◌ంఆ’ సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ విÖడియాలో ట్రెండింగ్‌గా మారాయి.



హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో ’కల్కి 2’ షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుండగా.. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. అమితాబ్ బచ్చన్ తన బ్లాగ్ ద్వారా ఈ ఫోటోలను షేర్ చేస్తూ.. ‘దాదాపు 40 ఏళ్ల తర్వాత మళ్ళీ కమల్ హాసన్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతినిస్తోంది. చివరిసారిగా మేమిద్దరం 1985లో ’గిరఫ్తార’ సినిమాలో కలిసి నటించాం‘ అని రాసుకొచ్చారు. ఇక అమితాబ్ షేర్ చేసిన ఫోటోలలో ఇద్దరు స్టార్స్ ఆత్మీయంగా కౌగిలించుకోవడం, సరదాగా ముచ్చటించుకోవడం కనిపిస్తోంది. ఇందులో బిగ్ బీ తన అశ్వత్థామ గెటప్‌లో కనిపించబోతున్నాడు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com